RNI-TELTEL/2017/72695

9 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :216

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## దళిత బంధు కోసం లంచం అడిగితే బట్టలు ఊడదీయిస్తా..

### కడియం శ్రీహరి వార్నింగ్

డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలన్న బీఆర్ఎస్ నేత

సంక్షేమ పథకాలు అర్హులు అందరికీ చేరాలని వ్యాఖ్య

హనుమకొండలో పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి హాజరు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వినూత్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులందరికీ చేరాలని బీఆర్ఎస్ నేత, స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం అభ్యర్థి కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఈ క్రమంలో దళిత బంధు, గృహలక్ష్మి వంటి పథకాలు రావాలంటే లంచం ఇవ్వాల్సిందేనని కొంతమంది మద్యవర్తులు లబ్దిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయని చెప్పారు. అయితే, ప్రభుత్వం తీసుకొచ్చిన ఏ పథకానికి కూడా రూపాయి లంచం ఇవ్వాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. ఎవరన్నా డబ్బులు అడిగితే తనకు చెప్పాలని కార్యకర్తలకు సూచించారు. సంక్షేమ పథకాల పేరుతో డబ్బులు వసూలు చేస్తే వారి బట్టలు ఊడదీయిస్తానని హెచ్చరించారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాలలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కడియం శ్రీహరి.. మీటింగ్ లో మాట్లాడుతూ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే రాజయ్య, పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే స్టేషన్ ఘన్‌పూర్‌ను నెం.1గా తీర్చిదిద్దుతానని కడియం శ్రీహరి కార్యకర్తలకు హామీ ఇచ్చారు.

## కండువాలు మార్చినంత సులభంగా పార్టీలు మారుతున్నారు

సమకాలీన రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హైదరాబాదులో సిటిజెన్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం

ముఖ్య అతిథిగా వెంకయ్యనాయుడు

ఒకే పార్టీలో ఉండి నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడాలని పిలుపు




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సమకాలీన రాజకీయ పరిస్థితులపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. భుజంపై కండువాలు మార్చినంత సులభంగా నాయకులు పార్టీలు మారుతున్నారని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. హైదరాబాదులో జరిగిన సిటిజెన్ యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓ నేత పార్టీ మారినప్పుడు, ఆ పార్టీ ద్వారా వచ్చిన పదవికి కూడా రాజీనామా చేయాలని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో కోట్లు ఉంటేనే ఓట్లు అనే పరిస్థితి నెలకొందని విచారం వ్యక్తం చేశారు. కానీ, సిద్ధాంతాలకు కట్టుబడి చేసే రాజకీయాల వల్లే ప్రయోజనం ఉంటుందని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం

వివరాలు 2లో..

## ఈజిప్టులో ఇజ్రాయెల్ టూరిస్టులపై కాల్పులు.. ముగ్గురి మృతి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఇజ్రాయెల్ సైనిక దళాలకు, హమాస్ మిలిటెం ట్లకు మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. గాజా నుంచి హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయిల్ పై ఐదువేల రాకెట్లతో దాడి చేయడంతో భారీగా నష్టం జరిగింది. ఇటు

వివరాలు 2లో..

## బీహార్‌లో విషాదం.. ఒక్కరోజులోనే నీట మునిగి 22 మంది మృతి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఇది మహా విషా దం అని చెప్పాలి. బీహార్ రాష్ట్రంలో ఒక్కరోజే వివిధ చోట్ల జరిగిన ప్రమాదాల్లో 22 మంది వరకు చనిపోయారు.

వివరాలు 2లో..

## టీఎస్ఆర్టీసీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ముత్తిరెడ్డి



టీఎస్ఆర్టీసీకి కొత్త చైర్మన్

ఇప్పటివరకు ఆర్టీసీ చైర్మన్ గా వ్యవహరించిన బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి

ఇవాళ బస్ భవన్ లో పదవీ స్వీకార కార్యక్రమం

రెండేళ్ల పాటు ఆర్టీసీ చైర్మన్ గా కొనసాగనున్న ముత్తిరెడ్డి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తెలంగా ణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) చైర్మన్ గా నేడు బాధ్యతలు చేపట్టారు. హైదరాబాదులోని బస్ భవన్ లో జరిగిన ఓ కార్యక్రమంలో లాంఛనంగా తన ఛాంబర్ లో ఆసీనులయ్యారు. టీఎస్ఆర్టీసీ చైర్మన్ గా ముత్తిరెడ్డి రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండగా, ఇటీవల ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో ముత్తిరెడ్డికి స్థానం లభించకపోవడం తెలిసిందే. కాగా, ముత్తిరెడ్డికి ముందు టీఎస్ఆర్టీసీ చైర్మన్ గా బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి వ్యవహరించారు. ఆయన పదవీకాలం ముగిసింది. ముత్తిరెడ్డి పదవీ స్వీకార కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మద్యం సొమ్ము వైసీపీ నేతల జేబుల్లోకి వెళుతోంది...

### సీబీఐ విచారణ జరిపించాలని అమిత్ షాను కోరిన పురందేశ్వరి

ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన పురందేశ్వరి

ఏపీలో మద్యం కొనుగోళ్లు, అమ్మకాల్లో అక్రమాలు జరుగుతున్నాయని వెల్లడి

క్యాష్ అండ్ క్యారీ విధానంతో భారీ అవినీతి చోటుచేసుకుంటోందని వ్యాఖ్యలు

అమిత్ షాకు వినతిపత్రం సమర్పణ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఏపీలో గత నాలుగున్నరేళ్లుగా మ ద్యం విధానంలో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి అన్నారు. పురందేశ్వరి ఇవాళ ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. ఏపీలో మద్యం కొనుగోళ్లు,

వివరాలు 2లో..





## నేడు చంద్రబాబు బెయిల్ పిటిషన్ పైనా, సీఐడీ కస్టడీ పిటిషన్ పైనా ఏసీబీ కోర్టులో తీర్పు... సర్వత్రా ఉత్కంఠ

స్కిల్ కేసులో చంద్రబాబు అరెస్ట్

సుప్రీంకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్

ఈ కేసులో రేపు తదుపరి విచారణ

అటు, ఏసీబీ కోర్టులో చంద్రబాబు, సీఐడీ పిటిషన్లపై తీర్పులు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** స్కిల్ కేసులో అరెస్టయిన టీడీపీ అధినేత చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయిం చిన సంగతి తెలిసిందే. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ రేపు సుప్రీం కోర్టులో విచారణకు రానుంది. ఎలాంటి ఆధారాలు లేకుండా తనపై సీఐడీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలని చంద్రబాబు తన క్వాష్ పిటిషన్ లో పేర్కొన్నారు. ఇటీవల ఈ పిటిషన్ లో వాదనలు విన్న జస్టిస్ అనిరుధ్ బోస్, జస్టిస్ బేలా త్రివేది

వివరాలు 2లో..

## హమాస్ కు మద్దతు ప్రకటించిన హిజ్బుల్లా... ఇజ్రాయెల్ లో 600కి పెరిగిన మృతుల సంఖ్య!

ఇజ్రాయెల్ పై హమాస్ భీకర దాడులు

అంతకంతకు పెరుగుతున్న మృతుల సంఖ్య

ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ వ్యవస్థను ఛేదించిన హమాస్ రాకెట్లు!

మా తుపాకులు, మా రాకెట్లు ఇక మీతోనే అంటూ హమాస్ కు హిజ్బుల్లా సంఘీభావం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఇజ్రాయెల్-పాలస్తీనా సంక్షోభం నేటికి రెండో రోజుకు చేరుకుంది. నిన్న హమాస్ ఇస్లామిక్ గ్రూప్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ భూభాగంపై పెద్ద ఎత్తున రాకెట్ దాడులు చేపట్టడం తెలిసిందే. హమాస్ ప్రయోగించిన చాలా రాకెట్లు ఐరన్ డోమ్ వ్యవస్థను ఛేదించుకుని ఇజ్రాయెల్ భూభాగంపై విధ్వంసం సృష్టించాయి. దానికితోడు హమాస్ మిలిటెంట్లు

వివరాలు 2లో..

## కేసీఆర్ ఎన్డీఏలో చేరే ప్రయత్నం నిజమే.. తెలంగాణ ఇంటెన్షన్స్ తాజా సర్వేలో సంచలన విషయాలు..!



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రధాని మోడీ నిజామాబాద్ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనా, ఆయన ఫ్యామిలీపైనా, బీఆర్ఎస్‌పై నా విరుచుకుపడిన ప్రభావం వేర్వేరు రూపాల్లో వ్యక్తమవుతున్నది. ప్రధాని స్పీచ్‌తో బీజేపీ గ్రాఫ్ రెండు శాతం పెరిగినట్లు తెలంగాణ ఇంటెన్షన్స్ అనే సంస్థ తాజాగా చేసిన సర్వేలో వెల్లడైంది. ఎన్డీఏ కూటమిలో చేరడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయత్నించారని మోడీ బహిరంగంగా వ్యాఖ్యానించింది నిజమే కావచ్చని 27% మంది

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి వర్సెస్ కోమటిరెడ్డి.. రాహుల్ దగ్గర తేల్చుకుందాం అంటూ ఎంపీల సవాల్..!



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ పార్టీ టికెట్ల ఎంపిక తుది దశ మీటింగ్ హాట్ హాట్‌గా కొనసాగుతున్నది. ఢిల్లీ వార్ రూమ్‌లో జరుగుతున్న స్క్రీనింగ్ కమిటీ మీటింగ్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డిల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగినట్లు సమాచారం. సీనియర్లు పోటీ చేసే స్థానాలలో రేవంత్ రెడ్డి కొత్తగా మరో ఇద్దరి పేర్లు చేర్చడంపై ఎంపీ కోమటిరెడ్డితో పాటు స్క్రీనింగ్ కమిటీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. టికెట్లు ఎంపిక తుది దశలో కొత్త పేర్లు ఇవ్వడం ఏమిటని? కోమటిరెడ్డి ప్రశ్నించగా.. తాను రాష్ట్రానికి అధ్యక్షుడిగా ఉన్నానని పార్టీ పరిస్థితులు కేడర్ పరిస్థితి తనకు తెలుసునని రేవంత్ సమాధానం ఇచ్చినట్లు తెలిసింది.ఇదే అంశంలో మిగతా స్క్రీనింగ్ కమిటీ సభ్యులు కోమటిరెడ్డికి మద్దతుగా రేవంత్‌తో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం.

వివరాలు 2లో..

# నేడు చంద్రబాబు బెయిల్ పిటిషన్ పైనా, సీఐడీ కస్టడీ పిటిషన్ పైనా ఏసీబీ కోర్టులో తీర్పు... సర్వత్రా ఉత్కంఠ

- మొదటి పేజీ తరువాయి

ధర్మాసనం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. దాంతో, సుప్రీంకోర్టులో రేపటి విచారణపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అటు, బెయిల్ కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ పైనా, సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్లపైనా విజయవాడ ఏసీబీ కోర్టులో ఇప్పటికే వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్లపై తీర్పును న్యాయస్థానం రిజర్వ్ లో ఉంచింది. రేపు సోమవారం ఈ పిటిషన్లపై తీర్పు వెలువడనుంది. ఇక, రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు , అంగళ్లు, ఫైబర్ నెట్ కేసుల్లో ముందస్తు బెయిల్ కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్లపై ఏపీ హైకోర్టులో రేపు తీర్పు వెలువడనుంది. ఈ కేసుల్లో ఇటీవల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

# కేసీఆర్ ఎన్డీఏలో చేరే ప్రయత్నం నిజమే..

## తెలంగాణ ఇంటెన్షన్స్ తాజా సర్వేలో సంచలన విషయాలు..!

- మొదటి పేజీ తరువాయి

ప్రజలు అభిప్రాయపడినట్లు తేలింది. కుమారుడు కేటీఆర్‌ను సీఎం చేయడానికి వీలుగా మోడీ ఆశీస్సులు పొందేందుకు కేసీఆర్ ప్రయత్నించింది కూడా నిజమే కావచ్చని మరో 9% మంది ఫీలయ్యారు. తెలంగాణ సంపదను తొమ్మిదేళ్ళలో కేసీఆర్ ఫ్యామిలీ దోచుకున్నట్లు 31% మంది అభిప్రాయపడ్డారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ ఫండింగ్ చేసినట్లు మోడీ చేసిన వ్యాఖ్యలతో 34% మంది ఏకీభవించారు.

కేసీఆర్ ఫ్యామిలీ అవినీతిని వెలికి తీస్తానంటూ మోడీ చేసిన హెచ్చరిక కార్యరూపం దాల్చే అవకాశముందని 24% మంది అభిప్రాయపడ్డారు. మోడీ నేతృత్వంలోని బీజేపీ ఈసారి ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించడానికి దారితీస్తుందని మరో 19% మంది అభిప్రాయపడ్డారు. గత వారం జరిగిన సర్వేలో బీజేపీకి కేవలం 8% విజయావకాశాలు ఉంటే మోడీ నిజామాబాద్ సభ తర్వాత గ్రాఫ్ 2% మేర పెరిగి 10 శాతానికి చేరుకున్నట్లు ఈ సర్వేలో తేలింది. బీఆర్ఎస్ 40%, కాంగ్రెస్ 34% చొప్పున ఓట్ షేరింగ్ పొందే అవకాశమున్నట్లు స్పష్టమైంది.

# సూర్యుడి వైపు ఆదిత్య ఎల్-1..! మిషన్‌పై ఇస్రో కీలక అప్‌డేట్




సూర్యుడిపై పరిశోధనలకు ఉద్దేశించిన ఆదిత్య ఎల్-1 మిషన్‌పై భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఆదివారం (అక్టోబర్ 8న) కీలక అప్‌డేట్ అందించింది. అంతరిక్ష నౌక సక్రమంగానే పని చేస్తుందని, సూర్యుడి వైపు దూసుకుపోతోందని చెప్పింది. ఇప్పటికే భూ గురుత్వాకర్షణ పరిధిని దాటేసింది. అయితే.. సరైన మార్గంలో ఆదిత్య-ఎల్1ని ఉంచేందుకు కీలకమైన ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపింది. స్పెస్ క్రాఫ్ట్‌లోని ఇంజిన్లను 16 సెకన్ల పాటు మండించి.. ట్రాజెక్టరీ కరెక్షన్ మ్యాన్‌యూవర్ ను నిర్వహించినట్లు పేర్కొంది. అక్టోబర్? 6వ తేదీన దిద్దుబాటు కార్యక్రమం జరిగిందని, ఈ ప్రక్రియలో స్వల్ప మార్పులు చేసినట్లు చెప్పింది. ఇలాంటి కరెక్షన్‌ను ఇస్రో చేపట్టడం ఇదే ఫస్ట్? టైం. సెప్టెంబర్ 19వ తేదీన చివరిసారిగా ట్రాన్స్-లాగ్రాంజియన్ పాయింట్ 1 ఇన్సర్షన్ మాన్యువర్‌ను పూర్తి చేసిన తర్వాత దాని ట్రాక్‌ను సరిచేయడానికి ఇది అవసరమని ఇస్రో పేర్కొంది. ట్రాన్స్-లాగ్రాంజియన్ పాయింట్ చుట్టూ హాలో ఆర్బిట్ చొప్పించాల్సి వచ్చినట్లు ఇస్రో చెప్పింది. ట్రాజెక్టరీ కరెక్షన్ చేయడంతో ఆదిత్య-ఎల్1 అంతరిక్ష వాహక నౌక.. ఉద్దేశించిన మార్గంలో కొనసాగుతోందనే విషయం నిర్ధారణకు వస్తుందని చెప్పింది. ఇంకొన్ని రోజుల్లో మాగ్నెటో మీటర్ మళ్లీ ఆన్ చేయనున్నట్లు వివరించింది. ఆదిత్య-ఎల్1 మిషన్‌ను సెప్టెంబర్ 2న ఇస్రో చేపట్టిన విషయం తెలిసిందే. పీఎస్ఎల్ సీ-57 లాంచ్ వెహికిల్ నుంచి ఆదిత్య ఎల్-1ని ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఆంధ్రప్రదేశ్?లోని శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగం నిర్వహించింది. ఆ తర్వాత కక్ష్యను మార్చుకుంటూ సూర్యుడి వైపు బయలుదేరింది. దాదాపు 120 రోజుల పాటు ప్రయాణించి లాగ్రెంజియన్ పాయింట్‌కు చేరుకోనుంది. ఇది భూమికి 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అక్కడ నుంచి సూర్యుడిపై అధ్యయనం చేయనుంది. సౌర గాలులు, సౌర తుఫాన్లతో పాటు నక్షత్రాల అధ్యయనంలోనూ సహాయం అందించనుంది. నక్షత్రాలు, గెలాక్సీ, ఖగోళ శాస్త్రానికి సంబంధించి అనేక రహస్యాలను అర్థం చేసుకోవడంలో సహాయపడనుంది.

# తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉన్నది



హైదరాబాద్ అంబర్ పేటలో సేవ భారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపును కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్? కాలేజీ వద్ద ఇప్పటికే డైనమిక్? లైటింగ్? సిస్టమ్? ఏర్పాటు చేశామని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర, ఆర్ట్స్? కాలేజీ చరిత్ర తెలిసేలా త్వరలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో లైటింగ్? అండ్? సౌండ్? సిస్టమ్? పెట్టబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే సుమారు 14 కోట్ల రూపాయలతో క్రీడలను మెరుగుపరిచేందుకు, ట్రాక్ ల నిర్మాణం చేపట్టబోతున్నామన్నారు. ఇటీవల ఓయూలో రెండు హాస్టళ్ల భవనాల కోసం కేంద్రం రూ.15 కోట్లు మొదటి దశ మంజూరు చేశామని కిషన్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భవనాల నిర్మాణ కోసం నిధులు మంజూరు చేసిందన్నారు. అంతేకాకుండా.. తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్? అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

మన దేశంలో కరోనా వచ్చినప్పుడు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్రం అనేక చర్యలు తీసుకుందని కిషన్ రెడ్డి తెలిపారు. మన రాష్ట్రంలో ఈఎస్?ఐ హాస్పిటళ్లలో అనేక వసతులు పెంచిందని.. మెడికల్? కాలేజీలో 50 శాతం సీట్లు కార్మికుల పిల్లలకు కేటాయించడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా.. గాంధీ, ఉస్మానియా, రైల్వే హాస్పిటల్?లో వసతులు మెరుగుపరిచిందని చెప్పారు. ప్రైమరీ సెంటర్లతో పాటు బస్తీ దవాఖానల కోసం, మౌలిక వసతుల కోసం పెద్ద ఎత్తున కేంద్రం నిధులు ఇచ్చిందని తెలియజేశారు. ఇదిలా ఉంటే.. రాష్ట్ర ప్రభుత్వం సిటీకి మూడు వైపులా హాస్పిటల్స్? కడుతామని హామీ ఇచ్చిందని.. కొత్త హాస్పిటళ్ల సంగతి అటుంచితే.. ఉస్మానియా హాస్పిటల్ ?లో కనీస వసతులు లేవని కిషన్ రెడ్డి తెలిపారు. వర్షం వస్తే మూసీ నీరు హాస్పిటల్? లోపలికి వస్తుందని.. ఇలా రాష్ట్ర ప్రభుత్వం హాస్పిటల్ ?ను నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ప్రజలకు వైద్య సాయం అందించే విషయంలో కేంద్రం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ఆయుష్మాన్? భారత్? కింద నచ్చిన హాస్పిటల్?లో పేదలు చికిత్స చేయించుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణలో ఆయుష్మాన్? కార్డు అందించే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలని డిమాండ్? చేస్తున్నామన్నారు. ఈరోజు హైదరాబాద్ లో సేవా భారతి ఆధ్వర్యంలో నాలుగు మెగా మెడికల్? క్యాంపులు పెట్టి పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు, చికిత్సలు అందిస్తున్నామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఢిల్లీలో టీకాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశం



తెలంగాణలో ఎన్నికల సమయం దగ్గర పడుతోంది. మరో వారం రోజుల్లోగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఈ క్రమంలో ఆయా పార్టీలు మేనిఫెస్టోలను సిద్ధం చేస్తున్నారు. అదే సమయంలో బరిలోకి దించే అభ్యర్థుల జాబితాలను సిద్ధం చేస్తున్నారు. ఇదే క్రమంలో పార్టీ నుంచి బీ ఫాం ఆశించి భగ్గపడ్డ నేతలకు సముచిత స్థానం కల్పించేందుకు కసరత్తు చేస్తున్నాయి. అయితే.. ఇప్పటికే బీఆర్ఎసల్ 119 స్థానాలకు 115 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పుడు బీజేపీ, కాంగ్రెస్ సైతం అభ్యర్థులను ప్రకటించేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే నేడు మరోసారి టీ కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ ఢిల్లీలో భేటీ కానుంది. అయితే.. తమకు ప్రాధాన్యం ఇవ్వాలంటూ అశావహులు ఏఐసీసీ కార్యాలయానికి పెద్ద సంఖ్యలో వస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా అధిష్టానం పెద్దల ఇళ్ల వద్ద టికెట్ల కోసం పడిగాపులు కాస్తున్నారు ఆశావాహులు. పెద్దలను కలిసి పైరవీలు చేస్తే తప్పా.. టికెట్లు ఖరారు కావన్న భావనతో కొందరు నేతలు.. ఢిల్లీ పెద్దలను కలిసి ప్రసన్నం చేసుకునేందుకు తంటాలు పడుతున్నారు. ఏఐసీసీ కార్యాలయం దగ్గర జగ్గా రెడ్డి, కుసుమ కుమార్ వంటి సీనియర్ నేతలు కనిపించగా.. స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ కె. మురళీధరన్ నివాసం వద్ద ఎంపీలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు ఆశావహులు పెద్ద సంఖ్యలో వచ్చి ఆయన్ను కలిసి వెళ్లారు. మురళీధరన్‌ను కలిసినవారిలో సునీత రావు, శివసేన రెడ్డి, అద్దంకి దయాకర్, మాధవి రెడ్డి, రాధిక, ప్రమోద్ కుమార్, మైలారం సులోచన సహా పలువురు ఉన్నారు.

# బీహార్‌లో విషాదం.. ఒక్కరోజులోనే నీట మునిగి 22 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

ఈ విషయాన్ని నితీష్ సర్కారే వెల్లడిం చింది.ఒకే రోజు నీట మునిగి 22 మంది మరణించారు. బీహార్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఒకే రోజు ఈ సంఘటనలు జరిగాయి. శనివారం (అక్టోబర్ 7న) బీహార్‌లోని పలు జిల్లాల్లో నీటిలో మునిగి సుమారు 22 మంది చనిపోయారు. భోజ్‌పూర్‌లో ఐదుగురు, జహనాబాద్‌లో నలుగురు, పాట్నా, రోహతాస్‌లో ముగ్గురు, దర్భంగా, నవాడలో ఇద్దరు, మాధేపురా, కైమూర్, ఔరంగాబాద్ జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున నీట మునిగి మరణించారు.

బీహార్‌లోని పలు చోట్ల ఒకే రోజు నీట మునిగి 22 మంది చనిపోవడం పట్ల సీఎం నితీశ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించారు. నీట మునిగి చనిపోయిన వారిలో 14 ఏళ్ల ఇద్దరు కవల సోదరులు కూడా ఉన్నారు.

# హమాస్ కు మద్దతు ప్రకటించిన హిజ్బుల్లా... ఇజ్రాయెల్ లో 600కి పెరిగిన మృతుల సంఖ్య!

- మొదటి పేజీ తరువాయి

పారాగ్లైడర్ల సాయంతో ఇజ్రాయెల్ గడ్డపై దిగి విచక్షణ రహితంగా కాల్పులు జరిపి నరమేధం సృష్టించారు. చాలామంది ఇజ్రాయెల్ పౌరులను హమాస్ మిలిటెంట్లు బందీలుగా పట్టుకున్నారు. హమాస్ మారణకాండలో మృతి చెందిన వారి సంఖ్య 600కి పెరిగినట్టు ఇజ్రాయెల్ మీడియా సంస్థలను ఉటంకిస్తూ అంతర్జాతీయ న్యూస్ ఏజెన్సీ రాయిటర్స్ పేర్కొంది. తాజాగా, ఈ సంక్షోభంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హమాస్ కు లెబనాన్ మిలిటెంట్ గ్రూప్ హిజ్బుల్లా బహిరంగంగా మద్దతు ప్రకటించింది. "మా చరిత్ర, మా తుపాకులు, మా రాకెట్లు... మాకు సంబంధించిన ప్రతిదీ ఇక మీతోనే" అంటూ హిజ్బులా సీనియర్ ప్రముఖుడు హాషీమ్ సఫిద్దీన్ పేర్కొన్నారు. పాలస్తీనా యోధులకు సంఘీభావం ప్రకటిస్తున్నట్టు తెలిపారు.

# ఈజిప్టులో ఇజ్రాయెల్ టూరిస్ట్‌లపై కాల్పులు.. ముగ్గురి మృతి

- మొదటి పేజీ తరువాయి

ఇజ్రాయిల్ కూడా ప్రతిదాడికి దిగింది. ఈ క్రమంలో ఈజిప్టులోని ఇజ్రాయెల్ టూరిస్టులపై కాల్పులు జరిగాయి. అలెగ్జాండ్రియా నగరంలో ఆదివారం (అక్టోబర్ 8న) జరిగిన ఈ ఘటనలో ముగ్గురు చనిపోయారు.అలెగ్జాండ్రియా నగరంలోని ఓ టూరిస్ట్ ప్లేస్ లో స్థానిక పోలీసు ఒకరు పర్యాటకులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఇజ్రాయెల్‌కు చెందిన ఇద్దరు పౌరులు, ఈజిప్టుకు చెందిన ఒక వ్యక్తి చనిపోయారు. ఈ విషయాన్ని ఈజిప్టు మీడియా వెల్లడించింది. పాంపీస్ పిల్లర్ సైట్ వద్ద జరిగిన మరొక దాడిలో ఓ వ్యక్తి గాయపడినట్లు తెలుస్తోంది. దాడి జరిగిన ప్రాంతాన్ని వెంటనే భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. ఈ ఘటనలో ఓ అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఈజిప్టు మీడియా చెప్పింది.

# మద్యం సొమ్ము వైసీపీ నేతల జేబుల్లోకి వెళుతోంది...

- మొదటి పేజీ తరువాయి

అమ్మకాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని, వాటిపై సీబీఐ విచారణ జరిపించాలని అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు వినతిపత్రం సమర్పించారు.

రాష్ట్రంలో మద్యం విక్రయాల సొమ్ము భారీ మొత్తంలో అనధికారికంగా వైసీపీ నేతల జేబుల్లోకి వెళుతోందని పురందేశ్వరి ఆరోపించారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలోని ఓ లిక్కర్ షాపులో విక్రయాలను పరిశీలిస్తే... రూ.1 లక్ష వరకు అమ్మకాలు జరగ్గా, రూ.700కి మాత్రమే డిజిటల్ చెల్లింపులు జరిగినట్టు వెల్లడైందని తెలిపారు. క్యాష్ అండ్ క్యారీ విధానంతో ఏపీ లిక్కర్ విధానంలో భారీ అవినీతి జరుగుతోందని, ప్రధానంగా చీప్ లిక్కర్ అమ్మకాల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ప్రజల నుంచి డబ్బులు దోచుకుంటూ ఉచితాలు ఇస్తున్నామని చెప్పుకోవడం హేయమని అన్నారు.

# కండువాలు మార్చినంత సులభంగా పార్టీలు మారుతున్నారు

- మొదటి పేజీ తరువాయి

ఒకే పార్టీలో ఉండి పోరాటం చేయాలని వెంకయ్య స్పష్టం చేశారు.

ఇవాళ చట్టసభల్లో మంచిగా మాట్లాడితే న్యూస్ కావడంలేదని, వక్రంగా మాట్లాడితేనే అది న్యూస్ అవుతుందని అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. రాజకీయాల్లోకి రావాలంటే బ్యాక్ గ్రౌండ్ తో పనిలేదని, అధ్యయనం చేయాలని సూచించారు.

# రేవంత్ రెడ్డి వర్సెస్ కోమటిరెడ్డి.. రాహుల్ దగ్గర తేల్చుకుందాం అంటూ ఎంపీల సవాల్..!

- మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ఇరువురి నేతలు మధ్య కొద్ది నిమిషాల పాటు ఫైట్ కొనసాగింది. చివరికి టికెట్ల ఎంపిక అంశం రాహుల్ గాంధీ వద్దనే తేల్చుకుందామంటూ ఇద్దరు నేతలు సవాల్ విసురుకున్నారు. మరోవైపు స్క్రీనింగ్ కమిటీలోకి తాత్కాలికంగా రేవంత్ టీమ్‌కు చెందిన బలరాం నాయక్, షబ్బీర్ అలీ పేర్లు పెట్టినప్పటికీ.. ఢిల్లీలో జరుగుతున్న టికెట్ల ఫైనల్ మీటింగుకు ఆ ఇద్దరు నేతలను అనుమతించలేదు. ఇది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మేడ్చల్
9 అక్టోబర్ 2023
www.subhatelangana.in



## నేర నియంత్రణ, పరిశోధనకు నిఘా నేత్రాలు దోహదపడతాయి..

- శ్రీ వెంకటాద్రి నగర్ కాలనీలో 9 నిఘా నేత్రాలు ప్రారంభం..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరు గ్రామం 15వ వార్డు శ్రీ వెంకటాద్రి నగర్ కాలనీలో నేను సైతం ప్రోగ్రాంలో భాగంగా 9 నిఘా నేత్రాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హయత్ నగర్ ఇన్స్పెక్టర్ హెచ్. వెంకటేశ్వర్లు, స్టేషన్ అడ్మిన్ ఆఫీసర్ సురేష్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిఘా నేత్రాలు నేరనివారణ, పరిశోధనకు దోహదపడతాయని అన్నారు. స్వచ్ఛందంగా ప్రతి కాలనీవాసులు నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నక్క రమేష్ గౌడ్, 15వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దోమలపల్లి శివకుమార్, మాజీ వార్డ్ మెంబర్ వెంకటేష్, కాలనీ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. మునుగోడు అభివృద్ధి సాధిస్తుంది

- బీఆర్ఎస్ పాలకులు చేసిన అభివృద్ధి శూన్యం
- మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగడం ఖాయం
- టిపిసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి





**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. మునుగోడు అభివృద్ధి సాధిస్తుందని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గములో అనేక గ్రామాలలో ఇప్పటికీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందని, మునుగోడు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పాలకులు శంకుస్థాపనలే తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని దండు మల్కాపురం గ్రామం నుండి ఆదివారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి ప్రజా చైతన్య యాత్రను మొదలుపెట్టారు. గడపగడపకు ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మండల కేంద్రంలోని ధర్మోజి గూడెం, యల్లగిరి, ఎల్లం బావి, తూప్రాన్ పేట్, కోయలగూడెం, కైతపురం గ్రామాలలో విస్తృతంగా ప్రజా చైతన్య యాత్రను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, యువజన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాదగోని శేఖర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊదరి నరసింహ, ఎస్టి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, ఏనుగు రవీందర్ రెడ్డి, రాచకొండ భార్గవ్, మేకల దేవేందర్ రెడ్డి, పన్నల రాజిరెడ్డి, ఊదరి నరసింహ ,ఊదరి శ్రీనివాస్, యాస నరసింహారెడ్డి, బత్తుల శ్రీహరి, ముప్పిడి సైదులు గౌడ్ ,అరవింద్ రెడ్డి, ఓబిసి సెల్ అధ్యక్షుడు నల్లెంకి వెంకటేష్ గౌడ్, ఎడ్ల రఘు, గ్రామశాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ, బలం శేఖర్ శివశంకర్ యాదవ్, తగరం నాగరాజు, చంచల శ్రీనివాస్ ముసు కుంట్ల రాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మునగనూర్ గ్రామం 15 th వార్డులో సీసీ రోడ్డుల శంకుస్థాపన..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూర్ గ్రామం 15%ష్ట్ర% వార్డులో సీసీ రోడ్డు లను 15వ వార్డ్ కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కో – ఆప్షన్ నక్క సువర్ణ రాజు గౌడ్, మాజీ ఎంపిటిసి నక్క రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నక్క శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్లు వెంకటేష్, భూపతి, రెడ్డప్పా, దోమలపల్లి శివ కుమార్, కాలనీల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, రామిరెడ్డి, కాలనీ సభ్యులు, కాలనీ మహిళలు, మధన్, యాదగిరి, శంకర్ నాయక్, రాంరెడ్డి, సత్యనారాయణ, గిరీష్, మహిపాల్, రవి, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాను

- గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ కాఫీలు పంపిణీ
- నియోజకవర్గంలో రూ.570కోట్ల అభివృద్ధి పనులు
- చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయడం కోసం మరోసారి గెలిపించాలి
- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి




**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**మునుగోడు ఉప ఎన్నిక తర్వాత నియోజకవర్గం అభివృద్ధి కోసం సుమారు రూ. 570కోట్ల నిధులతో వివిధ రకాల పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని జయశ్రీ గార్డెన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపాలిటీతో పాటు మండలములోని వివిధ గ్రామాలకు చెందిన 287మంది గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీలను పంపిణీ చేశారు. అదేవిధంగా చండూరు పట్టణంలోని బి ఆర్ సి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చండూరు మండలంలో 350మందికి, గట్టుప్పల్ మండలంలో 121మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో చేపట్టిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయడం కోసం మరోసారి తనను ఎమ్మెల్యే గా గెలిపించాలని ప్రభాకర్ రెడ్డి కోరారు. ముందు ఇడికూడ– గట్లమల్లపల్లి వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు, గొల్లగూడం గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. చౌటుప్పల్ లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మునగాల ప్రభాకర్ రెడ్డి, మచ్చ పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు కొత్త పర్వతాలు యాదవ్, జిల్లా కమిటీ సభ్యుడు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్, సర్పంచులు ఇందిరా సత్తిరెడ్డి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, గుర్రం కొండయ్య, బచ్చ రామకృష్ణ, చక్రం జంగయ్య తదితర సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. చందూర్ లో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, మున్సిపల్ ఛైర్మన్ తోకల వెంకన్న, ఎంపీడీఓ యాకుబ్ నాయక్, సర్పంచ్ ఇడం రోజా తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## జయహెూ చంద్రయాన్ - 3 బాలగేయాలు పుస్తకావిష్కరణ



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :** 08-10-2023 న గద్వాల సోమన్న వ్రాసిన జయహెూ చంద్రయాన్ - 3 బాలగేయాలు పుస్తకావిష్కరణ సభ ఏ .ఎస్. రావు నగర్ సికింద్రాబాద్ లో కినారే గ్రాండ్ హెూటల్ లో పుస్తకావిష్కరణ మహోత్సవం చాలా గొప్పగా నిర్వహించారు.
డాక్టర్ వి.డి.రాజగోపాల్ అధ్యక్షతన ముందుగా రవీంద్రబాబు అరవా ప్రార్ధనా గీతంతో సభను ప్రారంభించారు. తరువాత దీపాలంకరణ తరువాత రవీంద్రబాబు అరవా డాక్టర్ వి.డి.రాజగోపాల్ రచించిన గజల్ మువ్వన్నెల జెండాను స్వర కల్పన చేసి అద్భుతంగా పాడి ప్రేక్షకులను అలరించారు. ఇదే విధంగా డాక్టర్ వి.డి.రాజగోపాల్ రచించిన తెలంగాణ గీతం, మేలుకో రైతన్నా గీతంలను స్వరకల్పన చేసి అమోఘంగా పాడి ఆహుతులను అలరించారు.ఇదే విధంగా నోరి రఘురామమూర్తి దంపతులు సినిమా గీతాలు ఆలపించి అలరించారు.అలాగే కేశవ్ కొన్ని గీతాలు పాడి వీనులవిందు చేసారు.
అటు తర్వాత పుస్తకావిష్కరణ గందే సోమశంకర్ చేతుల మీద ఆవిష్కరించారు. అటు పిమ్మట ఒక్కొక్కరుగా డాక్టర్ వి.డి. రాజగోపాల్, గంటా మనోహర్ రెడ్డి,గాందే సోమశంకర్, పుస్తక స్వీకర్త కార్యక్రమ ప్రదాత ఏ.ఎల్.కృష్ణారెడ్డి ప్రసంగించారు
కొప్పుల ప్రసాద్ తదితర కవి మిత్రులు కవి పఠనం చేసారు.సభ ఆద్యంతం ఎంతో రసభరితంగా సాగింది.డాక్టర్ వి.డి.రాజగోపాల్ సభను నడిపిన తీరు అందరిని ఆకట్టుకుంది.వచ్చిన అతిధులను, కళాకారులను ,కవులను శాలువా, మేమొంటోలతో సత్కరించారు. ఇదే విధంగా ఏ.ఎల్.కృష్ణారెడ్డి దంపతులు రవీంద్రబాబు అరవా,నోరి రఘు రామమూర్తి ఇంకా మిగతా దంపతులను ఘనంగా సత్కరించారు.గద్వాల సోమన్నను కూడా సత్కరించి మంచి విందు బోజనంతో అందరి మనసులు దోచుకున్నారు ఏ.ఎల్.కృష్ణారెడ్డి దంపతులు.

## కెటిఆర్ సభకు భారీ ఏర్పాట్లు

- కేటీఆర్ రాక పై పాలకుర్తి క్యాంప్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించిన మంత్రి ఎర్రబెల్లి
- పాలకుర్తి, కొడకండ్ల మండలాల పార్టీ ముఖ్య నేతలతో ఎర్రబెల్లి దయాకర్ రావు సమావేశాలు




**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, చేనేత, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రేపు పాలకుర్తి నియోజకవర్గంలో చేయనున్న పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు తొర్రూరు పెద్ద వంగర రాయపర్తి దేవరుప్పుల మండలాలలో పర్యటించిన మంత్రి పాలకుర్తి కొడకండ్ల మండలాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల పార్టీ ముఖ్య నేతలు ప్రజాప్రతినిధులు ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. అంతేకాకుండా, జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, వివిధ శాఖల అధికారులతో పాలకుర్తి క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అధికారులతో చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించి తగు సూచనలు చేశారు. మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. అలాగే పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు సమావేశాల సందర్భంగా మంత్రి కేటీఆర్ పర్యటన వివరాలను వారికి తెలిపారు. తొర్రూరు లో భారీగా నిర్వహించనున్న బైక్ ర్యాలీ, బహిరంగ సభ లను సక్సెస్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి కి పాలకుర్తి, కొడకండ్ల లో ప్రజలు పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం

**అఖిల భారత అత్యంత వెనుకబడిన ప్రజల సునామీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంజాల యాకేందర్ గౌడ్**



**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**ఓబీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని అఖిల భారత అత్యంత వెనుకబడిన ప్రజల సునామీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంజాల యాకేందర్ గౌడ్ అన్నారు.ఆదివారం మండలంలోని గుర్తురు గ్రామంలో సునామీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యాకేందర్ గౌడ్ మాట్లాడుతూ....కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని తెలిపారు. ప్రధాన పార్టీలు బీసీలను ఓటర్లుగానే చూస్తున్నాయనే తప్ప వారికి జనాభా దామాషా ప్రకారం ఎంపీ ఎమ్మెల్యే సీట్లు కేటాయించడం లేదన్నారు. జనాభాలో బీసీల వాటా అత్యధికమని, ఆ ప్రజల సహకారంతో గద్దెనెక్కిన ప్రభుత్వాలు వారి ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మెర ఎల్లా గౌడ్, మండల అధ్యక్షుడు పంజాల సాయి నాయకులు మల్లయ్య, శ్రీధర్, అశోక్, ఉప్పలయ్య, సాయిమల్లు తదితరులు పాల్గొన్నారు.

## తంగడిపల్లిలో శరవేగంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మండల కేంద్రంలోని తంగడపల్లి గ్రామం లోని వార్డులో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరైన నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని తంగేడి పల్లి మాజీ సర్పంచ్ ముటుకులోజు దయాకర్ చారి అన్నారు .ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన పాల్గొని శంకుస్థాపన చేశారు .ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ముదిరాజ్ కమిటీ హాల్ కు పది లక్షల నిధులతో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 30 లక్షల రూపాయలతో ఎస్సీ మినీ ఫంక్షన్ హాల్ కు, 10 లక్షల రూపాయల తో రజక సంఘ భవనం ఏర్పాటుకు ఆదివారం ముగ్గు పోయడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో తంగడపల్లి మాజీ సర్పంచ్ ముటుకులోజు దయాకర్ చారి, పంచాయతీరాజ్ ఏఈ సందీప్ రెడ్డి ,మాజీ ఎంపిటిసి జి కృష్ణ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గట్టు వెంకన్న, రజక సంఘం అధ్యక్షులు కేతరాజు గోపాల్, ఆరో వార్డు అధ్యక్షులు రావుల ముత్యాలు, 15వ వార్డు అధ్యక్షులు ఉదయ్ కిషోర్, కెవిఎస్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండమడుగు శ్రవణ్ కుమార్, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులను సన్మానించిన

**జడ్పీటిసి మంగళపెల్లి శ్రీనివాస్ దంపతులు**



**శుభ తెలంగాణ :** తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ తుది ఫలితాలలో సత్తాచాటి ఉద్యోగాలు పొందిన బందు మనోజు, మంగళపల్లి సురేష్, మంగళపల్లి నాగరాజు లను ఆదివారం తొర్రూరు జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, సభిహ భాను స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం నుండి వచ్చి ఇలా పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించి తల్లిదండ్రుల కళలను సహకారం చేయడం చాలా సంతోషం. భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను ఎందుకోవాలని తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి మంచి చేయాలనీ అన్నారు.మేము ఉద్యోగం సాధించడంలో మాకు అండగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ నిలిచింది, ట్రస్ట్ ద్వారా ఉచిత వ్రాత పరీక్ష శిక్షణ, దేహ దారుడ్యా శిక్షణ ఇచ్చి మమ్మల్ని ప్రోత్సహించారని ఉద్యోగం సాధించిన యువకులు అన్నారు .ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపాలిటీ 6వ డివిజన్ అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న,బందు యాకసాయిలు మంగళపల్లి వెంకన్న,మంగళపల్లి సుధాకర్, మంగళపల్లి నాగరాజు, మంగళపల్లి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే యాదవుల సంక్షేమం

- 5 లక్షల కోట్లతో గొర్రెల పంపిణీ పథకం అమలు
- పదవుల్లో రాజేందర్ యాదవ్ కు సముచిత గౌరవం
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

**(మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :** యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, బీఆర్ఎస్ పాలనలోనే యాదవులకు తగిన గుర్తింపు లభించిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.

యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు, రియల్టర్ బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలో యాదవ సింహ గర్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమానికి ముందు పాల కేంద్రం నుంచి బస్టాండ్ వరకు వందల వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.

అనంతరం ఎల్ వై ఆర్ గార్డెన్ లో నిర్వహించిన యాదవ సింహ గర్జన సభలో బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన అనుచరులు వందల సంఖ్యలో మంత్రి సమక్షంలో బి ఆర్ ఎస్ లో చేరారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ....

76 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ఏ ప్రభుత్వం గుర్తించని యాదవులను ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించి ఎన్నో విధాలుగా వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు.

రాజకీయంగా, సామాజికంగా తెలంగాణలో యాదవులకు ప్రత్యేక గుర్తింపు లభించిందని చెప్పారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా యాదవుల్లో ఐదుగురికి శాసనసభ్యులుగా, ఒకరికి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందని అన్నారు. సంక్షేమ భవనం నిర్మాణం కోసం కోకాపేటలో రూ. 250 కోట్ల విలువ కలిగిన 5 ఎకరాల భూమిని ఇవ్వడంతోపాటు, నిర్మాణానికి రూ.5 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల పిల్లల విద్య కోసం రాష్ట్రంలో 200 గురుకుల పాఠశాలలు నిర్మించి ఉచితంగా విద్య, పుస్తకాలు, దుస్తులను అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని యాదవులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని కోరారు. యాదవులను ప్రోత్సహించేలా 75 శాతం సబ్సిడీపై గొర్రెలను అందిస్తున్నది ఒక్క తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు త్వరగా డీడీలు చెల్లిస్తే వారికి గొర్రెల యూనిట్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ యాదవ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యతనిచ్చారని తెలిపారు

యాదవుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ దేశంలోనే ఎక్కడాలేని విధంగా రూ.5 లక్షల కోట్లతో గొర్రెల పంపిణీ పథకాన్ని చేపట్టారని తెలిపారు.ఇందులో గొల కురుమలకు రూ.4 లక్షల యూనిట్లు (84 లక్షల గొర్రెలు) రెండేండ్ల కాలంలో అందజేశామని పేర్కొన్నారు.

రాజేందర్ యాదవ్ కు త్వరలో సముచిత పదవి కేటాయించి గౌరవిస్తానని హామీనిచ్చారు.

బీరప్ప గుడి నిర్మాణానికి రూ. 10 లక్షలు, గంగమ్మ గుడి నిర్మాణానికి రూ. 10 లక్షల కేటాయిస్తున్నట్లు మంత్రి హామీని ఇచ్చారు. పట్టణంలోని బీరప్ప గుడికి నగదు రూ.2 లక్షలు అందజేసి, మహబూబాబాద్ రోడ్డులో అయ్యప్ప స్వామి గుడికి రాజేందర్ యాదవ్ గతంలో 16 లక్షల విలువగల భూమిని విరాళంగా అందించగా సదరు భూపత్రాలను మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ రైతు బంధు జిల్లా సమితి సభ్యుడు కిషోర్ రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, కౌన్సిలర్ దొంగరి రేవతి, నాయకులు గుండాల నరసయ్య, దొంగరి శంకర్,ముద్దసాని సురేష్, మణిరాజ్, తూర్పాటి రవి, కొలుపుల మల్లయ్య, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరులో డిజిటల్ లైబ్రరీకి మోక్షం ఎప్పుడో

- చినిగిన చొక్కా అయినా తొడుక్కో, కానీ ఒక కొత్త పుస్తకాన్ని కనుక్కో
- అనే గురుజాడ అప్పారావు నానుడి ని తెలంగాణ ప్రభుత్వం.
- లైబ్రరీల విషయములో అనుసరించాలని. పుస్తక పఠన ప్రియులు కోరుకుంటున్నారు.
- తొర్రూరు డివిజన్ పరిధిలో పట్టించుకోని మున్సిపల్ అధికారులు ,ప్రజా ప్రతినిధులు






**(మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**ఇటీవాలి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఉద్యోగ భర్తీ కార్యక్రమం దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీగా మారిన తోరూరు నందు గ్రామీణ జనాభా పట్టణ జనాభా సుమారుగా 30 వేలకు మించి ఉన్నటువంటి

ఈ పరిస్థితులలో విద్యార్థిని ,విద్యార్థులు,

ఇంటర్ కాలేజ్ , డిగ్రీ కాలేజ్ విద్యార్థులు పేదరికంలో ఉండి ప్రభుత్వ కాలేజీలలో చదువుతున్నప్పటికీ స్థానికంగా ఉన్న లైబ్రరీ నందు అరో, కోర వసతులతో నాటినుండి నేటి వరకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన. ఏలాంటి మార్పు లేని పరిస్థితిని ఈ ప్రాంత ప్రజలు గమనిస్తున్నారు.

సీనియర్ పౌరులకి , విద్యార్థినీ విద్యార్థులకు, నిరుద్యోగులకు అసౌకర్యంగా చెత్తా,చెదారం ,మౌలిక సదుపాయాలు లేని పరిస్థితి స్థానిక లైబ్రరీ యందు ఉన్న పరిస్థితులను గమనించవచ్చు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఆధునిక సౌకర్యాలతో కూడిన లైబ్రరీ ఏర్పాట్లను పరిశీలించాలని, స్థానిక తొర్రూరు పట్టణవాసులు కోరుకుంటున్నారు

కాయల నాగరాజు 2వ వార్డ్ తొర్రూరు.

# ఇబ్రహీంపట్నం పోచారం గ్రామస్థులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చెరికలు..

- టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో...



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**తుక్కుగూడ సభలో తెలంగాణ సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో టిపిసిసి ఉపాధ్యక్షులు మల్రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్యారెంటీ తుమ్మటి బుల్లెట్ మహేష్ యాదవ్ పొట్ల చెరువు రాకేష్ కాటం కిషోర్ గౌడ్ పల్లె శివ విరాట్ వారియర్, మైలారం లడ్డు యాదవ్ ఆధ్వర్యంలో పోచారం గ్రామానికి సంబంధించిన యువకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో మల్రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మహిపాల్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, పోచారం గ్రామశాఖ అధ్యక్షులు తాళ్లపల్లి చిన్న, తలపెల్లి వెంకటేష్, సింగల్ విండో డైరెక్టర్ దోకురు లింగారెడ్డి, చింతాకుల శివ గౌడ్, పంది కిషన్, గొరిగే కుమార్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గోరిగ లింగం, పోచారం యూత్ ప్రెసిడెంట్ తుమ్మటి మహేష్ యాదవ్, చింతాకుల లడ్డు, చింతాకుల భాను ప్రకాష్, బతుక్క రమేష్ యాదవ్, బతుక్క మహేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన.

- రాయబారపు నాగేశ్వరరావు, మాధవి.

**డోర్నకల్, శుభ తెలంగాణ :**తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలోని దళితులను గుర్తించి దళిత కుటుంబాలు అభివృద్ధి చెందాలని సీఎం కేసీఆర్ లక్ష్యంతో, సంక్షేమానికి పాటు పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ డోర్నకల్ మండల అధ్యక్షుడు నున్న రమణ అన్నారు. డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ఆదివారం ఎక్కువమందికి దళిత బంధు మంజూరు సందర్భంగా సీఎం కేసీఆర్, శాసనసభ్యుడు డిఎస్ రెడ్యానాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన రాయబారపు నాగేశ్వరావు మాధవి ఈ సందర్భంగా మాట్లాడుతూ మా కుటుంబానికి దళిత బంధు మంజూరి అయినందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం దేశం గర్వించేవిధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రతి కుటుంబంలో మనో ధైర్యాన్ని, సంతోషాన్ని కల్పిస్తుందన్నారు. ప్రతి పక్షాలకు దిమ్మతిరిగేలా బీఆర్ఎస్ మెనిఫెస్టో రాబోతుందన్నారు. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన హాట్రిక్ కొట్టేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు కు ఓటు వేసి శాసనసభ్యుడు డీఎస్ రెడ్యానాయక్ కు డోర్నకల్ నియోజవర్గంలోని దళితులు అందరం ఏకమై కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విద్యాసాగర్, సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి, ఎంపీటీసీ నున్న మల్లికార్జున్, స్థానిక సర్పంచ్ నున్న విజయలక్ష్మి జగన్, కో ఆప్షన్ మెంబర్ అజిత్ మియా, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ హయాంలోనే పల్లెల సమగ్రాభివృద్ధి

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు




**(మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**సీఎం కెసిఆర్ పాలనాదక్షతతో తెలంగాణ పల్లెలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.మండలంలోని వెంకటాపురం గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని గ్రామ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ తో కలిసి మంత్రి ప్రారంభించారు.అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ....రాష్ట్ర ఆవిర్భావం జరిగిన వెంటనే దశాబ్దాల తరబడి ప్రజలను పీడిస్తున్న అనేక గడ్డు సమస్యలను ప్రభుత్వం శాశ్వతంగా పరిష్కరించిందని అన్నారు. అస్తవ్యస్తంగా తయారైన గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పరివర్తనను సాధించేందుకు పల్లె ప్రగతి పేరుతో సమగ్ర ప్రణాళిలను ప్రవేశపెట్టిందని తెలిపారు. గ్రామపంచాయతీ భవనాలు లేని గ్రామాల్లో

ఒక్కో పంచాయతీ భవనానికి రూ 25లక్షలు వెచ్చిస్తూ అధునాతన సౌకర్యాలతో నిర్మించామన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఓ హరిప్రసాద్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ హరి ప్రసాద్, ఎంపీ ఓ గౌస్, గ్రామపంచాయతీ స్థలదాత రూపిరెడ్డి కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బొలగాని శ్రీనివాస్, ఉప సర్పంచ్ రవి నాయక్, వార్డు సభ్యులు సునీత,స్వరూప,సోమ నరసమ్మ, శీలం రామ్మూర్తి, శ్రీనివాస్,కవిత,సరోజన, మల్లయ్య,సుజాత,మహేష్, నాయకులు ప్రమోద్ లక్ష్మణరావు, వెంకన్న, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్మెట్టు jnnurm కాలనీ వాసి గుండె పోటుతో హటాత్మరణం..

- దిక్కుతోచని స్థితిలో అంత్యక్రియలకు దాతల కోసం ఎదురు చూపు..
- విరాళాలు సేకరించి మృతుని కుటుంబానికి అండగా నిలబడిన సురక్ష సేవా సంఘం..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**అబ్దుల్లాపూర్మెట్టు మండలం %యిఅఅబతీఎ% కాలనీ కి చెందిన ముత్యాల శ్రీనివాస్ (52) కూలీ పని చేసుకుని భార్య, ఇద్దరు పిల్లలతో జీవించే వాడు ఆదివారం తెల్లవారు జామున ఉన్నట్టుండి కుప్ప కూలి గుండె పోటుతో మరణించాడు. వీరిది చాలా పేద కుటుంబం మృతదేహం రోడ్డుపై ఉంచి దిక్కుతోచని స్థితిలో అంత్యక్రియలు కోసం దాతల కోసం ఎదురు చూసారు. విషయం తెలుసుకున్న సురక్ష సేవా సంఘం గ్రూపు సభ్యుల నుండి విరాళాలు సేకరించి అంత్యక్రియలు కు సరిపడా 9000/- రూపాయలు మృతుని భార్యకు అందించి అండగా నిలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపిశంకర్ యాదవ్, ఈసి మెంబర్ అచిని మహేష్, సభ్యులు కేతరాజు నర్సింహ, శ్రీనివాస్ యాదవ్, సంతోష్, పాషా ఇంకా కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు మంజూరైన సందర్భంగా సీఎం కెసిఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్రపటాని పాలాభిషేకం.

**డోర్నకల్ శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం దళిత బంధు ఈ పథకం కింద డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలో 9 మందికి దళిత బంధు మంజూరైన సందర్భంగా సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నున్న రమణ మాట్లాడుతూ దేశంలోని ఎక్కడ లేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని అన్నారు. దళితులు ఆర్థికంగా ఎదగాలని సీఎం కేసీఆర్ దళితులకు గుర్తించి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే ఎన్నికలలో దళితులు ఏకమై బిఆర్ఎస్ పార్టీకి మీ ఓటు వేసి ఎమ్మెల్యే రెడ్యానాయక్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తారని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, ఎంపీటీసీ మల్లికార్జున్, సర్పంచ్ లక్ష్మి జగన్, సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు దళిత బంధు లబ్ధిదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే సమక్షంలో స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరికలు...



**అబ్దుల్లాపూర్మెట్టు, శుభ తెలంగాణ :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్మెట్ మండలం బండరావిరాల గ్రామానికి చెందిన సుమారు 100 మంది స్వచ్ఛందంగా రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్రం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సందర్భంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, బండరావురాల ఎంపిటిసి దంతూరి అనిత మహేందర్ గౌడ్, గ్రామ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బంటి యూత్ ఫోర్స్, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్నం కాంగ్రెసులో భారీ చేరికలు.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం...

- దండుమైలారం, పోచారం గ్రామాల నుండి స్వచ్ఛందంగా వందలాది మంది యువకులు మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో చేరిక..
- వందలాది మంది యువకులతో మల్ రెడ్డి రంగారెడ్డి క్యాంపు కార్యాలయం...కాంగ్రెస్ కార్యకర్తల్లో ఫుల్ జోష్..
- యువతని మభ్యపెట్టి మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి ఇబ్రహీంపట్నంలో డిపాజిట్లు గల్లంతు కాయం...



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**తుక్కుగూడలో తెలంగాణ తల్లి సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం దండు మైలారం, పోచారం గ్రామాల నుండి సుమారు 600 మంది యువకులు ఆదివారం తొర్రూరు క్యాంప్ కార్యాలయంకు పెద్ద ఎత్తున ర్యాలీగా విచ్చేసి టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ%ా%గత తొమ్మిదేళ్లుగా యువతకు ఉద్యోగాలు ఇస్తానని%ా%నిరుద్యోగ భృతి ఇస్తానని%ా%కేజీ టు పేజీ వరకు%ా%ఉచిత విద్య అమలు చేస్తానని.. నమ్మబలికి మోసం చేసిన కల్వకుంట్ల కుటుంబానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో వేలాది మంది యువత టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని దొంగ ఓట్లతో దొడ్డిదారిన గెలిచిన అవినీతి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని పట్నం ప్రజలు ఇంటికి పంపడం ఖాయమైందని అన్నారు.. సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములను ప్రజల్లోకి తీసుకు వెళుతున్నామని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అవినీతి రాజ్యమేలుతుందని అధికార పార్టీ నాయకులు ధరణి పేరుతో భూమాఫియాకు పాల్పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల భవిష్యత్తు బాగుపడుతుందని మహిళలు రైతులు వృద్ధులు నిరుద్యోగులు విద్యార్థులు సంతోషంగా ఉంటారని తెలియజేశారు. రాబోయే రోజుల్లో పట్నం నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అయ్యే పరిస్థితి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జడ్పిటిసి, జడ్పీ ఫ్లోర్ లీడర్ భూపతి గళ్ళ మహిపాల్, చిలుక మధుసూదన్ రెడ్డి, కప్పరి చందు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంకాల కరుణాకర్, దండు మైలారం కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు ఎంపిటిసి పిట్టల అనసూయ సీతయ్య, రావణమోని లింగం ముదిరాజ్, రవి, బాల్ రాజ్, గుత్తా రాజశేఖర్ రెడ్డి, నిట్టు గాలయ్య, పోచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలు తాళ్లపల్లి వెంకటేష్, రామారావు, చిన్న, లింగారెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో జనసేనను ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

- మునుగోడు ఎన్నికల బరిలో గోకుల రవీందర్ రెడ్డి
- త్వరలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర చేపడుతారు
- ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా
- మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి గోకుల రవీందర్ రెడ్డి



**చౌటుప్పల్ . శుభ తెలంగాణ :**రానున్న తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో జనసేన పార్టీ ఎన్నికల బరిలో నిలబడుతుంది అని నియోజకవర్గ ఇంచార్జ్ గోకుల రవీందర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ ఇప్పటికే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 32 స్థానాల్లో పోటీ చేస్తుందని ప్రకటించిన విషయం తెలిసిందే అని అన్నారు. సామాన్య మధ్యతరగతి కుటుంబ నేపథ్యం నుండి వచ్చి విద్యార్థి నాయకుడిగా ప్రయాణం ప్రారంభించి అనేక విద్యార్థి నిరుద్యోగ ఉద్యమాలలో జనసేన పార్టీ తరుపున పోరాడడం జరిగిందని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో అత్యధికంగా ఐదు వేల మంది జనసేన క్రియాశీలక సభ్యులు ఉన్నారని అన్నారు. గతంలో రోడ్లపై పాదయాత్రలు చేసి ప్రభుత్వాన్ని ప్రశ్నించి సమస్యల పరిష్కారించడం జరిగిందని అన్నారు. సమస్యల కుప్పగా మునుగోడు నియోజకవర్గం తయారయ్యిందని, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని కచ్చితంగా జనసేన పార్టీ సామాన్య మధ్యతరగతి యువత కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. మునుగోడు నియోజకవర్గం లో విద్యా, వైద్య, రోడ్లు, యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేవని వాపోయారు. స్థానికులకు సరైన ఉద్యోగ అవకాశాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ బడులలో సరైన సౌకర్యాలు లేవని తెలంగాణ ఏర్పాటయ్యాక కూడా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నదని అన్నారు. రానున్న ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించినట్లయితే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పర్నే శివారెడ్డి, పులకరం చంద్రకాంత్, మెగావత్ బద్రి రాజు నాయక్, చిదిగుళ్ళ దినేష్, మహేష్, నరేష్, మధు, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పాత కక్షలతోనే హత్య... ఆటోతో బైకును ఢీకొట్టి హత్య...



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** పాత కక్షలు, పాత స్క్రాప్ ఉపసమానులు తనకు విక్రయించకుండా మరొకరికి విక్రయిస్తున్నారంటూ కక్ష పెంచుకొని శ్రీశైలం అనే అతను తన స్నేహితులు కలిసి తన సమీప బంధువును హత్య చేసిన సంఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎల్బీనగర్ డిసిపి కార్యాలయంలో ఆదివారం డిసిపి సాయి శ్రీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం మజీద్పూర్ గ్రామానికి చెందిన తూర్పాటి శ్రీశైలం, తూర్పాటి దశరథ, తూర్పాటి లింగస్వామి, తూర్పాటి రామచందర్, తూర్పాటి వెంకటేశం వీరంతా ఒకే గ్రామానికి చెందిన సమీప బంధువులు వీరు మజీద్పూర్ గ్రామంలో నివాసం ఉంటున్నారు తూర్పాటి శ్రీశైలం కు తూర్పాటి రామచంద్రాల మధ్య చిన్న చిన్న తగాదాలు ఎప్పుడు జరుగుతూ ఉంటాయి. తూర్పాటి శ్రీశైలం మజీద్పూర్ గ్రామంలో పాత స్క్రాప్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. తూర్పాటి రామచందర్ తనకు పాత సామాన్లు విక్రయించడం లేదని, తగాదాలు జరుగుతాయి. వీరి మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. దీంతో రామచందర్ ను చంపాలని నిర్ణయించుకున్న శ్రీశైలం అతని స్నేహితులు దశరథ, లింగస్వామి సహాయం తీసుకొని పథకం ప్రకారం 6 అక్టోబర్ 2023 సాయంత్రం రామచందర్, వెంకటేశం లు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అదునుగా భావించి శ్రీశైలం బాటసింగారం సమీపంలోని పిఎస్ పిడిఐటిసి లిమిటెడ్ పేపర్ గోడౌన్ సమీపంలో ఆటోతో ద్విచక్ర వాహనాన్ని వెనుక భాగాన ఢీకొట్టాడు. రామచంద్ర తలకు తీవ్ర గాయాలయి అక్కడక్కడ పడి చనిపోయాడు. వెంకటేష్ కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వెంకటేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రామచందర్ ను చంపాలనే నిర్ణయించుకున్న శ్రీశైలం ఆటో తో ఢీ కొట్టి హత్య చేశాడని రామచందర్ కుటుంబ సభ్యులు అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు శ్రీశైలం, దశరథ, లింగస్వాములను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని డిసిపి వెల్లడించారు. వీరి వద్ద నుండి టీవీఎస్ ఎక్సెల్ వాహనం, పియగో ఆటో మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. విలేకరుల సమావేశంలో ఎల్బీనగర్ అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, వనస్థలిపురం ఏసిపి భీమ్ రెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ సిఐ ఎ. మన్మోహన్, ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు.

**చౌటుప్పల్ . శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు రాంబాబు ఆధ్వర్యంలో 50 మంది యువకులు వివిధ పార్టీల నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెల్లమల్ల కృష్ణారెడ్డి చేపట్టిన పాదయాత్రలో వారు పాల్గొని వారి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చలమల్ల కృష్ణారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. యువకులు, మహిళలు, సమస్త ప్రజానికం కాంగ్రెస్ పార్టీ రావాలని కోరుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మారగోని శేఖర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊదరి నరసింహ, ఎస్టి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి ఒకరు మృతి



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**గడ్డి మందు తాగి మృతి చెందిన సంఘటన మండలంలోని జగ్గు తండా శివారు చింతల్ తండాలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మద్యానికి అలవాటు పడి వ్యవసాయాన్ని పట్టించుకోవడంలేదని భార్య మందలించినందుకు చింతల్ తండాకు చెందిన బానోత్ కిరణ్ (40) శనివారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో గడ్డి మందు తాగగా, మహబూబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి 11 గంటలకు మృతి చెందినట్లు ఆయన తెలిపారు. ఆయన భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

# ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా బతుకమ్మ చీరలు



**సర్పంచ్ వేములు రజిత రామ్ రెడ్డి**

**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రతి బతుకమ్మ పండగకు ప్రభుత్వం చీరలను పంపిణీ చేస్తున్నదని సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో బతుకమ్మ చీరలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ.. మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక రకాల పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో డీలర్లు ప్రభాకర్, మాసెట్టి వెంకన్న, గుండాల బిక్షం, మహిళ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ప్రజల్లో మంచి స్పందన..

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను పెద్ద అంబర్ పెట్ మున్సిపల్ కేంద్రంలో గడపగడపకు, ప్రజలకు తెలియజేస్తూ పెద్ద అంబర్పెట్ మున్సిపల్ కేంద్రంలో ప్రచార హోరును ప్రారంభించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు, మల్ రెడ్డి రంగారెడ్డి...



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**ఇటీవల తుక్కుగూడ సభలో తెలంగాణ ప్రదాత, సోనియా గాంధీ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్పెట్ మున్సిపాలిటీ మండల కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి వివరించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టిందని బీఆర్ఎస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ప్రజలు తరిమికొట్టాలని తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు నమ్మి, హర్షిస్తున్నారని, ఇందిరమ్మ రాజ్యం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, పెద్ద అంబర్పెట్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చామ సంపూర్ణవిజయ శేఖర్ రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు భాస్కరాచారి, స్థానిక కౌన్సిలర్లు పసుల రాజేందర్ ముదిరాజ్, పండుగుల జయశ్రీరాజు, కందాడి అనుపమసుప్రసేన్ రెడ్డి, బొర్ర అనురాధసురేష్, జోర్క గీతశ్రీరాములు, ఒరుగంటి సుజాత తో పాటు నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు పంది పెంటయ్య, సిద్దంకి మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు దండెం రాజశేఖర్ రెడ్డి, మజ్జిగ లక్ష్మారెడ్డి, ఒరుగంటి కొండల్ గౌడ్, శంకరయ్య గౌడ్, యాంజల పరమేశ్వరి, సంజీవ, బుయ్య జ్ఞానేశ్వర్, యాంజాల గిరి, మధు గౌడ్, బొర్ర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హయత్నగర్ - 1 డిపోతో అనుబంధం మరువలేనిది: డిపో మేనేజర్ రఘు...



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** నా 30 సంవత్సరంల సర్వీసులో హయత్నగర్ - 1 డిపోతో ఉన్న అనుబంధం మరువలేనిది అని బదిలీ పై వెళ్తున్న డిపో మేనేజర్ రఘు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేను వృత్తి రీత్యా అనేక డిపోలలో బాధ్యత లు నిర్వర్తించినాను కానీ దాదాపు ఇక్కడ 3 సంవత్సరంలు ఉత్తహాకంగా ఏ రోజు కూడా టెన్షన్ లేకుండా సాఫీగా ఉద్యోగం చేశాను అని దీనికి సహకరించిన నా టీం కు ధన్యవాదములు తెలియజేస్తూ అలాగే బస్సుల రాకపోకల విషయంలో సహకరించిన వివిధ గ్రామాల నాయకులకు, అధికార, అనధికారులకు, మీడియా మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. నేను హయత్నగర్ - 1 డిపో నుండి కాచిగూడ వెళ్లిన కూడా హయత్నగర్ డిపో పైన ఆధారభిమానాలు అలాగే ఉంటాయని తెలిపినారు. అంతేగాక నా స్థానంలో డిపో మేనేజర్ గా విచ్చేసిన జలగం విజయ్ కు బాధ్యతలు అప్పగించి వారికి ఎల్లవేళల నా వంతు సూచనలు సలహాలు ఇస్తూ చేదోడు వాదోడుగా ఉంటానని తెలియజేసినారు. ఇంత చక్కగా నా మీద ఉన్న అభిమానంతో ఇంత పెద్దగా కార్యక్రమం నిర్వహించదుకు గాను డిపో సిబ్బందికి, ప్రత్యేకంగా గుడి కమిటి వారికి ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో నూతన డిపో మేనేజర్ విజయ్, సహాయ మేనేజర్ లు శ్రీనివాస్, విజయకుమారి, చందర్, నారాయణ, సూపర్ వైజర్ లు శ్రీనివాస్ రెడ్డి, నెహ్రూ, బాలిరెడ్డి, జంగయ్య, మైస నరేష్, లక్ష్మణ్, వినయ్, వెంకటేష్, రాఘవేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా ఎడ్ల రఘుమారెడ్డి నియామకం



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మండలం శేరిల్ల గ్రామానికి చెందిన ఎడ్ల రఘుమా రెడ్డి ను యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ ఆదివారం నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా ఎడ్ల రఘుమా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ఆదేశాలను పాటిస్తూ, యువతను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షింప చేయడానికి నిరంతరం పని చేస్తా నన్నారు. టి పి సి సి ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి చలమల్ల కృష్ణారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డికి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, రాజీవ్ ట్రస్ట్ చైర్మన్ రావుల మాధవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి , చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులకు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

శుభ తెలంగాణ TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మేడ్చల్
9 అక్టోబర్ 2023
www.subhatelangana.in


# ముదిరాజుల ఆత్మగౌరవ సభకు భారీగా తరలిన టేక్మాల్ మండల ముదిరాజులు



**శుభ తెలంగాణ :** హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరుగుతున్న ముదిరాజ్ ఆత్మగౌరవ సభ పార్టీలకతీతంగా భారీగా తరలిన టేక్మాల్ మండల లోని ముదిరాజ్ నాయకులు ముదిరాజుల హక్కుల కోసం ముదిరాజులను రాజకీయంగా అణగదొక్కుతున్న పార్టీలకు బుద్ధి చెప్పేందుకే ఈ సభ ముఖ్య ఉద్దేశం ముదిరాజుల హక్కులను కాల రాస్తున్నారు ముదిరాజ్ కులాన్ని బిసి. డి నుండి బీసీ.ఏ లో కలపాలని ప్రధాన డిమాండ్ ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ముదిరాజ్ ఐక్య వేదిక ఇచ్చిన పిలుపు మేరకు మండలం లోని ముదిరాజ్ లు హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ నందు తలపెట్టిన బహిరంగ సభకు తరలి వెళ్ళారు.ఈ సందర్భంగ ముదిరాజ్ సంఘం నాయకులూ నాయికోటి భాస్కర్ మాట్లాడుతూ ముదిరాజ్ లు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని, రాజకీయంగా ముదిరాజ్ లను అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఈ సభను విజయవంతం చేసి ముదిరాజ్ ల ఆత్మగౌరవాన్ని ముదిరాజ్ ల ఐక్యతను చాటాలని ఇందుకు గాను ముదిరాజ్ లు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు ఈయన వెంట ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు సొలపురి రాజు ముదిరాజ్ గడిల శ్రీనివాస్ ముదిరాజ్ సభ్యులు నీరుడీ సత్యనారాయణ ముదిరాజ్, బోగం జయవర్ధన్ ముదిరాజ్, దొడ్ల నాగరాజు ముదిరాజ్, తలారి రమేష్ ముదిరాజ్, తిమ్మిగారి శంకు ముదిరాజ్, భోగం వీరన్న ముదిరాజ్, రాములు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ ఎన్నిక



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని మద్దాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం. కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ కమిటీని వలిగొండ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పులి పలుపూల రాములు, గరిసె రవి పలుసం సతీష్ జక్కుజంగారెడ్డి కొమ్మారెడ్డి నరేష్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో భాగంగా అధ్యక్షునిగా సూ నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కందాటి నిఖిల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా నాయని మాధవరెడ్డి. సామ చంద్రారెడ్డి, సుది శ్రీనివాస్ రెడ్డి యూత్ అధ్యక్షులుగా మహేందర్ రెడ్డి సోలిపురం పెద్ద నర్సిరెడ్డి నాయన కృష్ణారెడ్డి సూది రాజశేఖర్ రెడ్డి నిమ్మారెడ్డి కమలాకర్ రెడ్డి, నాయన కరుణాకర్ రెడ్డి సోలిపురం అనంతరెడ్డి మల్లారెడ్డి జక్కా కొండల్ రెడ్డి వాకిటి లింగారెడ్డి మధుసూదన్ రెడ్డి మాత నరసింహ మీసాల అరుణ్ లను ఎన్నుకున్నారు.

# అమరజీవి చెర్క జగన్నాధం ఆశయాలను సాధిస్తాం:సిపిఎం




**వలిగొండ శుభ తెలంగాణ :** గోకారం మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ చెర్క జగన్నాధం ఆశయాలను సాదించేందుకు నిరంతరం కృషి చేస్తామని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు

ఆదివారం రోజున చెర్క జగన్నాథం 26 వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ చెర్క జగన్నాథం చిన్నతనంలోనే ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమం ద్వారా వామపక్ష భావాజాలానికి ఆకర్షితుడై గోకారం గ్రామంలో ప్రజా సమస్యలపై నిరంతరం పని చేసేవాడని ప్రధానంగా పేదలు వ్యవసాయ కార్మికులు, కూలీల సమస్యలపై గ్రామంలో ఉన్న భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజలందరినీ ఐక్యం చేసేవారని అన్నారు ఆ సమయంలోనే గోకారం గ్రామ సర్పంచ్ ప్రజలు అవకాశం కల్పిస్తే సర్పంచ్ గా గెలుపొంది నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్న సందర్భంలో ఓర్వలేని భూస్వాములు నక్సలైట్లతో కుమ్మక్కై తప్పుడు ప్రచారం ద్వారా జగన్నాథంని చంపాలని అనేక కుట్రలు చేశారన్నారు వలిగొండ మండల కేంద్రంలో మిట్టమధ్యాహ్నం రెండు గంటలకు ఆయనను తుపాకులతో కాల్చి చంపారని ఆయనను చంపితే ఎర్ర జెండా లేకుండా పోతుందని అనేకమంది పేదల భూముల్ని ఆక్రమించుకోచ్చనే ఉద్దేశంతో భూస్వామ్య శక్తులు కుట్రలు చేసినా జగన్నాథం గారి స్ఫూర్తితో సిపిఎం మరింత ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్కూరి రాంచందర్, పట్టణ కార్యదర్శి గర్దాసు నర్సింహ,పట్టణ నాయకులు కొంతం తిర్మల్ రెడ్డి,వేముల లక్ష్మయ్య,కవిడే కృష్ణ,మొగిలిపాక బొందయ్య,అజ్జు పాషా,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

# శేరిలింగంపల్లి మైనారిటీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ




**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమేట్ లో 2000 గజాల లో (ఎంపీ నిధులు రూ. 50 లక్షలు మరియు ఎమ్మెల్యే సీడీపీ మరియు ఎస్ డి ఎఫ్ నిధులు రూ. 50 లక్షల రూపాయల అంచనా వ్యయం తో) మొత్తం 1 కోటి రూపాయల అంచనావ్యయం తో నూతనంగా నిర్మించబోయే మైనారిటీ మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకై కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, హమీద్ పటేల్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీ సమాజం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారు అని, షాది ముబారక్, రంజాన్ బట్టల పంపిణీ కార్యక్రమం, మైనార్టీ పాఠశాలలు నెలకొల్పి నాణ్యమైన ఉచిత విద్యను అందించడం జరుగుతుంది అని , మైనారిటీ సమాజం కోసం అందరికి అందుబాటులో ఉండే విదంగా ,అన్ని హంగుల తో,సకల సౌకర్యాలతో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను 2000 గజలలో నిర్మించడం జరుగుతుంది అని, ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, అడిగిన వెంటనే స్థలాన్ని కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మంత్రి కేటీఆర్ కి, 50 లక్షల రూపాయలు నిధులు మంజరి చేసిన ఎంపీ రంజిత్ రెడ్డి కి ప్రత్యేక కృత్షతలు తెలియచేస్తున్నాను అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. పేద ,మధ్యతరగతి ప్రజలందరికి ఉపయోగపడే విధంగా మైనారిటీ మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ను నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని నాణ్యత ప్రమాణాల తో నిర్మించాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు ,మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ను అన్ని హంగులతో ,అదునుతంగా ప్రయివేట్ ఫంక్షన్ హాల్లకు దీటుగా నిర్మిస్తున్నామని,పేద ,మధ్యతరగతి ప్రజలు పెళ్లి లు చేసుకోవడానికి ఇందులో పైన స్టేజి పక్కన రెండు గదులు ,దీపాలు ,విశాలమైన హాల్, అధునాతన టైల్స్ , పార్కింగ్ వంటి సకల వసతులతో నిర్మిస్తున్నామని, ఈ ఫంక్షన్ హాల్ కాలనీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని కాలనీ అభివృద్ధి మరియు సమస్యల పై చర్చించుకోవడానికి చిన్న చిన్న సమావేశాలు, బర్త్ డే పార్టీలు ,వివాహాలు , పొదుపు సమాఖ్య మహిళా ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది అని, సభలు,సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం ఉపయోగపడుతుంది అని, మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణము పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది. తన దృష్టికి వచ్చిన .ఏ చిన్నసమస్యనైనా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని , ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు . మైనారిటీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణంలో నా వంతు కృషి ,సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని,అవసరమైతే మరిన్ని నిధులు కేటాయించి పూర్తి చేస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. అన్ని రకాల మౌళిక వసతులు కలిపిస్తామని, మీకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ,మారబోయిన రాజు యాదవ్,శ్రీనివాస్ యాదవ్, గౌతమ్ గౌడ్ మరియు ముస్లిం పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటోనగర్ టిఎస్ఆర్టిసి కార్గో సర్వీస్కు ఉత్తమ అవార్డు..

**టిఎస్ఆర్టిసి కార్గో సేవలలో హైదరాబాద్ రీజియన్ ఆటోనగర్ కార్గో ఏజెంట్ అవార్డ్ గ్రహీత: పారంద సాయి..**




**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ లోని ఆటోనగర్ లో ఉన్న టిఎస్ఆర్టిసి కార్గో,లాజిస్టిక్ సర్వీస్ (హైదరాబాద్ రీజియన్) కు చెందిన అన్ని ఏజెంట్ల కన్నా ఆటోనగర్ లో ఉన్న కార్గో ఏజెంట్ పారంద సాయి అత్యధికంగా బిజినెస్ నిర్వహించినందుకు, ముఖ్యంగా కస్టమర్లకు మంచి సర్వీస్ అందిస్తున్నందుకు వీ.సి సజ్జనర్ (ఐ.పీ.ఎస్) %ڈ% టీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ చేతుల మీదుగా పారంద సాయి కి వారి కుటంబసభ్యులకు ఉత్తమ అవార్డును అందజేశారు. అదేవిధంగా కస్టమర్లకు ఉత్తమమైన సేవలందిస్తున్నందుకుగాను వారికి అభినందనలు తెలియజేసి ఇంకా ఉన్నత స్థాయికి చేరే విధంగా సేవలందించాలని మరియు పారిశ్రామికవేత్తలకు అతి చేరువలో ఉన్న కార్గో సర్వీస్ ను వినియోగించుకోవాలని మీ మీ పార్సెలను క్షేమంగా భద్రంగా చేరవేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్గో బిజినెస్ హెడ్ సంతోష్ కుమార్, గిరి మహేష్ కుమార్, అమరేందర్ రాజు, శ్రవణ్ కుమార్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కుంభం సమక్షంలోకాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బరిసెట్టి వెంకటేశం,మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం ఆధ్వర్యంలో సుమారుగా 45 మంది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి నాయకులు గరిసే రవి, పలుసం సతీష్,కొమ్మ రెడ్డి నరేష్ రెడ్డి,బోడ హరికృష్ణ,పులిపలుపుల రాములు,కొత్త జంగయ్య, నరసింహ,తోట గట్టయ్య,జక్కల కొమురయ్య,కొంతం వెంకటరెడ్డి,ఎలం నరసింహ, జక్కల ప్రభాకర్,రోశయ్య, నరసింహ,కంబాల ఎల్లయ్య, పురుగుల మల్లయ్య,మేడ బొయిన నరసింహ,యూత్ అధ్యక్షులు పోష బోయిన నరేష్,ఉపాధ్యక్షులు వల్లం నరేష్,జక్కల శివ,కంబాల ఎల్లయ్య,చిలుముల నర్సిరెడ్డి,రవీందర్ రెడ్డి, జక్కల నవీన్,శ్రీశైలం, శంకరయ్య,కొలగాని పెంటయ్య,తోట మహేష్, ఐలయ్య, కొత్త ఆనంద్,మంటిపల్లి గంగయ్య,మహేష్,బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ దేవతకు జలాభిషేకం , బోనాల సమర్పన



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. మండల కేంద్రంలో ఈనెల 1వ తారీకున సాయంత్రం రంగాపురం గ్రామ దేవత ముత్యాలమ్మ గర్భ గుడిపై పిడుగు పడటంతో గర్భ గుడి బయట , లోన పాక్షికంగా ధ్వంసం కావడంతో గుడికి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకుండా ఉండటంతో గ్రామస్తులు గ్రామానికి ఏ హరిష్టం రాకుండా ఆలయంనకు మరమ్మత్తులు చేపట్టారు. ఆదివారం గ్రామంలో మహిళలు పెత్త ఎత్తున ముత్యాలమ్మ దేవతకు జలాబిషేకం చేశారు. కొంత మంది తమ బోనాల ద్వారా మొక్కులను చెల్లించారు. ఆలయ సమీపంలో పురోహితలతో హోమం పూజలు నిర్వహించారు. గ్రామంలో అందరిని ఆయురాగ్యాలతో చల్లగా చూడాలని బక్తులు వేడుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు దెంచనాల ఆనందచారి, నరేందర్ , గుండ్లా జవహార్ రెడ్డి, మాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# అడ్డగోలు రిజర్వేషన్ విధానాన్ని వెంటనే తొలగించాలి..

**రిజర్వేషన్లు సామాజికపరమైనవి తప్ప ఆర్థికపరమైనవి కావు...**



**శుభ తెలంగాణ :**అగ్రకులాలలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు ( %జుబొ% ) రిజర్వేషన్ల మూలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని విపిజి ఫౌండేషన్ చైర్మన్ వజీర్ ప్రకాష్ గౌడ్ తెలియజేశారు. ఆదివారం ఎల్బీనగర్ చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ సాక్షిగా ఆదివాసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైస్ చైర్మన్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే. గాంధీ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విపిజి ఫౌండేషన్ చైర్మన్ వజీర్ ప్రకాష్ గౌడ్, బీసీ కులాల ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బొంగు వెంకటేష్ గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించి ఉండకపోయి ఉంటే ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాల వారు ఇంకా వెనుకబాటు తనానికి గురయ్యే వారని, అయినా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు సామాజికపరమైనవి తప్ప ఆర్థికపరమైనవి కావు అని తెలియజేశారు. 2019లో 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా అగ్రకులాలలో ఆర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాల పేరిట రిజర్వేషన్లు అని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడు శాతం కూడా లేని కులాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. దీని కారణంగానే ఈరోజు తెలంగాణలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలలో తక్కువ మార్కులు వచ్చిన అగ్రకులాలకు ఉద్యోగాలు దక్కాయని, ఎస్సీ ఎస్టీ బీసీలలో ఉన్న విద్యార్థులు ఎక్కువ మార్కులు వచ్చిన గాని ఉద్యోగాలు దక్కే పరిస్థితి లేదని తెలియజేశారు. ఇటువంటి అడ్డగోలు రిజర్వేషన్ విధానాన్ని వెంటనే తొలగించి ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీ చావా సత్య నాగ దుర్గాప్రసాద్, చందు నాయక్, రాజు నాయక్, శివా నాయక్, తిరుపతి నాయక్ మహిళలు కవిత, స్వరూప, రత్న, ఉమా తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com